# ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు ...





**మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మార్చి 21 (చట్టం న్యూస్) :** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక వెంకటాపురం రోడ్డుకు వెళ్లే ఈద్గాలో రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ , వైస్ చైర్మన్ సోమ రజిని శేఖర్ 16 వార్డు కౌన్సిలర్ జాటోతు బద్రు నాయక్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. వారు సంయుక్తంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలుపుతూ గత ప్రభుత్వాలు ముస్లింల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లింల అభివృద్ధి కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా మసీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ రంజాన్ పండుగను పురస్కరించుకొని వెంకటాపురం రోడ్డుకు వెళ్లే మార్గంలో ఉన్నటువంటి ఈద్గాలో 9-30 సమయంలో ఏర్పాటు చేసిన ఈద్-ఉల్-ఫితర్ పవిత్ర నమాజ్ కు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం సోదరులు 8 గంటల ప్రాంతంలో ఈద్గాకు చేరుకొని కమిటీ ఏర్పాటు చేసిన సమయానికి నమాజును చేయడం జరిగిందని తెలుపుతూ ఈ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులందరూ ఒక నెల ఉపవాసాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ప్రతిరోజు ఐదు పూటలు మసీదులో నమాజులను చదవడం జరిగిందని తదనంతరం ఈద్-ఉల్-ఫిదర్ పండుగ నమాజును ఎంతో నిష్టతో ప్రార్ధనను చేసుకోవడం జరిగిందని, నమాజ్ తర్వాత ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగిందని ప్రశాంత వాతావరణంలో ప్రార్థనలు చేసుకోవడానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు,మున్సిపల్ శాఖ కమిషనర్ శ్యాంసుందర్,స్థానిక పోలీస్ సిబ్బందికి,మున్సిపల్ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ ఉపాధ్యక్షులు మహమ్మద్ మౌలానా పాషా, మహమ్మద్ షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శులు మమ్మద్ యాకుబ్ పాషా, సయ్యద్ చాంద్ పాషా, కోశాధికారి మహమ్మద్ గౌస్ మైనోద్దీన్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమినుల్ ఇస్లాం, మహమ్మద్ సలాం పాషా, మహమ్మద్ ఇజాస్, మహమ్మద్ అబ్దుల్ గని, మాజీ కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ అబ్దుల్ జలీల్, ముస్లిం మత పెద్దలు మహమ్మద్ జలీల్, మహమ్మద్ నదీమ్ పాషా, మహమ్మద్ యూసుఫ్ అలీ, మహమ్మద్ అబ్దుల్ రషీద్ వీరితోపాటు వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా అందజేత



**బోయిన్ పల్లి మండలం/ మార్చి 21,( చట్టం న్యూస్) :** బోయిన్ పల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామంలోని ముస్లిం మహిళలకు రంజాన్ పండుగ సందర్భంగా ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి అందచేస్తున్న "ఈద్ కా తోఫా" ను గౌరవ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు గ్రామంలోని ముస్లిమ్ సోదర సోదరీమణులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు కోలుపుల ప్రవీణ్,ఉప సర్పంచ్ కళ్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యులు కోలు పల మల్లేశం నాయకులు సత్తయ్య,చంద్రయ్య, శ్రీనివాస్,నాగార్జున్,చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గేట్ ఫలితాల్లో కొడిమ్యాల యువకుడి సత్తా




**కొడిమ్యాల, మార్చి 21(చట్టం) :** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ముమ్మాడి రాజసింహ గురువారం వెలువడిన గేట్ ఫలితాల్లో ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగంలో ఆల్ ఇండియాస్థాయిలో 57వ ర్యాంకు సాధించి తన సత్తా చాటాడు. రాజసింహ ప్రస్తుతం కేరళలోని తిరువనంతపురం ఐఐఎస్టీలో బీటెక్(ఏరో స్పేస్ ఇంజనీరింగ్)చివరి సంవత్సరం చదువుతున్నాడు. రాజసింహ ఇటీవల ఇస్రోలో సైంటిస్ట్ ఇంజినీర్ ఉద్యోగం సాధించిన విషయం విదితమే. ఈ సందర్భంగా రాజసింహను పలువురు అభినందించారు.

## పేదలకు గొప్ప వరం ఇందిరమ్మ ఇండ్లు.

• మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్





**పెగడపల్లి, మార్చ్ 21( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం పరిధిలోని వెంగళాయిపేట గ్రామంలో దావుల అనిత -- రవి కుటుంబానికి ఎస్సీ ఎస్టీ వికలాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్, సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం స్థానిక సర్పంచ్ మోకినపల్లి గోపాల్,తో కలిసి ఘనంగా ప్రారంభించి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్, అనంతరం చైర్మన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పేద ప్రజలకు గొప్ప వరం, గ్రామ అభివృద్ధికి బలమైన పునాది. గ్రామ అభివృద్ధి -- ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీ కుంచె రాజేందర్ కార్యదర్శి కిరణ్ బాబు - మాజీ ఎస్ పి టి సి కదారి సుప్రియ -- తిరుపతి నాయకులు తోట మల్లేశం సభ్యులు తోట మల్లేశం- వార్డు సభ్యులు శ్రీరాం నర్సయ్య పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మునిసిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించిన గౌడ సంఘం సభ్యులు



**భూదాన్ పోచంపల్లి ; మార్చ్ 21 (చట్టం ప్రతినిధి) :**
పోచంపల్లి మునిసిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజని శ్రీనివాస్ గౌడ్ ను గౌడ సంఘం భవనంలో సభ్యులు మరియు యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు . కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులు తండా వెంకటేష్ గౌడ్ , కార్యదర్శి మక్తాల పోచయ్య గౌడ్ , కోశాధికారి మక్తాల వెంకటేష్ గౌడ్ ,మాజీ అధ్యక్షులు కంది యాదయ్య గౌడ్ , చెరుకు బిక్షపతి గౌడ్ ,చెరుకు అంజయ్య గౌడ్ , బండి యాదగిరి గౌడ్ , యువజన సంఘం అధ్యక్షుడు ముప్పిడి శ్రీనివాస్ గౌడ్ , తంతరపల్లి శ్రీనివాస్ గౌడ్ , గునిగంటి రమేష్ గౌడ్ , గునికంటి వెంకటేష్ గౌడ్, వేముల సుమన్ గౌడ్ పాల్గొన్నారు .

## చికిత్స పొందుతూ యువకుడి మృతి



**కొడిమ్యాల, మార్చి 21(చట్టం) :** మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ళ పవన్(27)పురుగుల మందు తాగి మృతి చెందాడు. కొడిమ్యాల ఎస్సై ఎస్.సందీప్ తెలిపిన వివరాల్లోకి వెళితే..పవన్ కు గత కొన్ని సంవత్సరాల నుండి తన డైరీ ఫామ్ లో నష్టాలు రావడం, అప్పులు, బ్యాంకు లోన్ తదితర ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనోవేదనకు గురై ఈ నెల 13 న తన ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగడం జరిగిందన్నారు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు పవన్ ను వెంటనే హాస్పిటల్ కు తరలించగా అక్కడా చికిత్స పొందుతూ ఈ నెల 21 న(శనివారం)మరణించాడని, మృతుడి తండ్రి గుగ్గిళ్ళ రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన అను మల్ల చంద్రమౌళి



ఉమ్మడి కరీంనగర్ జిల్లా / మార్చి 21,( చట్టం బ్యూరో) ; కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ ను కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ బీజేపీ జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు అను మల్ల మిత్ర మండలి సభ్యులు ఉన్నారు.

## డ్రగ్స్ వద్దు..క్రికెట్ ముద్దు





**కొడిమ్యాల, మార్చి 21(చట్టం) :** డ్రగ్స్ వద్దు..క్రికెట్ ముద్దు అనే నినాదంతో క్రికెట్ పోటీలను నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 19, 21న మండలస్థాయి అండర్ - 20 క్రికెట్ టోర్నీ సెమిస్, ఫైనల్ మ్యాచ్ లను నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో విన్నర్ గా నాచుపల్లి, రన్నర్ గా పూడూరు లు నిలువగా మొదటి బహుమతిగా 1,500, రెండవ బహుమతిగా 1,000 రూపాయల నగదు బహుమతిని అలాగే 2,400 రూపాయల విలువ చేసే మొదటి కప్ ను కొడిమ్యాల ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, రెండవ కప్ ను 4వ వార్డు సభ్యులు పర్లపల్లి అఖిల్ లు విజేతలకు అందజేయడం జరిగింది. ఫైనల్ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య హాజరై మాట్లాడుతూ..యువత గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు మార్గంలో వెళ్లకుండా ఆటల వైపు వస్తే మంచి ఆరోగ్యం, ఉద్యోగాలు వస్తాయని అన్నారు. 4వ వార్డు సభ్యులు పర్లపల్లి అఖిల్ మాట్లాడుతూ..యువత నిరంతరం గ్రౌండ్ లో కష్టపడితే తనవంతు సహాయం చేస్తానని అన్నారు. టోర్నమెంట్ ను బత్తిని సుమంత్, హుజు లు నిర్వహించగా ఈ టోర్నమెంట్ లో క్రికెట్ క్లబ్ కొడిమ్యాల అధ్యక్షులు రాపర్తి లక్ష్మణ్, పీడీ బల్కం అనిల్, పండు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన రంజాన్ వేడుకలు.

**పెగడపల్లి. మార్చ్ 21( చట్టం న్యూస్ ):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలో రంజాన్ వేడుకలను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు మండల కేంద్రంలోని ఈద్గా వద్ద మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ప్రార్థనల్లో దేశం రాష్ట్రం గ్రామాలు అన్ని బాగుండాలి పంటలు బాగా పండాలి అందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటూ ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు జానీ పాషా రహీం మండల మైనార్టీ అధ్యక్షులు నబి మజీద్ అధ్యక్షులు ఇమామ్ మహబూబ్ మరియు అజీమ్ నబి ఖలీల్ సుకూర్ ఇస్మాయిల్ రజాక్ అజిముద్దీన్ అప్సర్ వలి పాషా తదితరులు పాల్గొన్నారు.



## నూతన చేతి పంపు ప్రారంభం




**కొడిమ్యాల, మార్చి 21(చట్టం) :** మండల కేంద్రంలోని 12వ వార్డులో గల బోరుబావికి నూతన చేతి పంపును బిగించారు. గ్రామ సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి శనివారం కొబ్బరికాయ కొట్టి చేతి పంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, వార్డు మెంబర్లు మహేందర్, రాధ, రాజనర్సింగరావు, కృష్ణవేణి, శ్రీజ, గౌతమి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అజయ్ గౌడ్, ఐక్య సంఘం అధ్యక్షుడు రాజేశం, 12వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.సి దర్యాప్తు చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

-------

## భూదాన్ పోచంపల్లిలో ఘనంగా రంజాన్ వేడుకలు

**భూదాన్ పోచంపల్లి ; మార్చ్ 21 (చట్టం ప్రతినిధి) :** పట్టణ కేంద్రంలో శనివారం ఈద్-ఉల్-ఫితర్ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఈద్గా వద్ద ప్రత్యేక నమాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ ఖాసీఫ్ , మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, మహమ్మద్ షరీఫ్, సయ్యద్ సాధక్, మహమ్మద్ అరీ పుల్లా, మహమ్మద్ జహంగీర్, ఉమర్,సయ్యద్ అజ్జు, సయ్యద్ ఏజాస్, సయ్యద్ అబ్బాస్, అన్వర్, అబ్దుల్ రహీం, నదీమ్, జమీల్, హైమద్, షేక్ జహంగీర్, వహీద్, మోహిన్, జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ"పరాభవ".. పంచాక్షరీలు



శ్రీ పరాభవ
నామ వత్సరం
చైత్రమాసము
శుక్ల పక్షము
గురువారము
పాడ్యమి నామ

శుభ తిథియే
శుభ ఘడియే
ఉగాది పర్వం
నకు స్వాగతం
జయాపజయం
సమాహారాలు

శ్రీ "పరాభవ"
పేరు చూడకు
అధైర్యం వద్దు
అనుమానాలు
వదులు కొని
ముందుకు సాగు

తీపి వగరు
చేదు కారము
ఉప్పు పులుపు
షడ్రుచులుల
వేళవింపులు
జీవనసారం

కష్ట సుఖాలు
మంచిచెడులు
తోడు నీడగా
జీవన యానం
ఒడిదుడుకు
[illegible]
గాంచి

ఆరు రుచులు
ఆరగించంగా
అవనినంతా
ఆనందముగా
మామిడాకుల
తో తోరణాలు

చక్కగా కట్టి
కోవెల చేరి
దైవం దర్శించి
పంచాంగమును
శ్రవణం చేసి
ఆదాయ వ్యయం

లెక్కలు కట్టి
సాయం సంధ్యలో
కవితా గోష్టి
లో పాలుగొని
కవనం చెప్పి
సన్మానములు

స్వీకరించింగ
మది మురిసే
మైమరిపించే
పంచాక్షరీ ల
కవిత విని
పండితులంతా

మెచ్చుకోలు గా
చప్పట్లు కొట్టి
భుజము తట్టి
ఉగాది పర్వం
పంచాక్షరాల
నీరాజనాలు

సమర్పయామి
పంచాయుధాల
అహంకారము
దుర్గుణాలను
జయించాలని
ఆధ్యాత్మికంగా

ఎదగాలని
ఎదిగే కొద్ది
ఒదగాలని
కోరుకుందాము
శ్రీ "పరాభవ"
నామ ఉగాది
శుభాకాంక్షలు ...

రచన :- వేనాప
భవాని నగర్
కోదాడ 98484 32533.

## కౌసల్యాదేవి



కోసలదేశ రాజు తనయ కౌసల్యాదేవి.
ధర్మపరురాలు దశరథ మహారాజు ధర్మపత్ని.
సర్వ సద్గుణ రాశి, సర్వ వంద్య
సౌశీల్యవతి, సౌజన్యమూర్తి, కరుణాల రాశి.
సాక్షాత్తు శ్రీమన్నారాయణునినే ఇక్ష్వాకు కులదీపకుని అందించిన సంతానవతి.

మమతానురాగములతో ఆ లోక రక్షకుని పెంచిన భాగ్యం దక్కించుకున్న మాతృమూర్తి.
ఆ ధర్మస్వరూపుని వేలి పట్టుకుని నడిపంచిన భాగ్యం దక్కించుకున్న మాత
అమ్మ అని పిలిచే పిలుపులో అమృతాన్ని చవి చూచిన తల్లి.
రాముని చిరునవ్వులోనే లోకాన్ని చూసుకొని మురిసిపోయిన సాధ్వి.


?పదునాలుగేళ్ళ వనవాస వార్త విన్నప్పుడు ఆమె గుండె నీరయ్యింది.
పుత్రుడిని పంపలేక లోలోన ఎంతో క్షోభను అనుభవించింది.
కానీ తండ్రి మాట నిలబెట్టడం కోసం రాముడు అడవికి వెళ్ళాడు.
ధర్మ రక్షణ కోసం మనసును రాయి చేసుకున్న ఉత్తమురాలు.

?కన్న బిడ్డ దూరమైనా లోక క్షేమమే ఆమె కాంక్షించింది.
కైక కోరికతో కలిగిన వేదనను, ఓర్పుతో భరించిన ఉత్తమ సాధ్వి.
ఆమె సహనం మేరు పర్వతం కన్నా మిన్న.
ఆదర్శ మాతృ మూర్తిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది కౌసల్యాదేవి.

?రాముడు అయోధ్యకు వచ్చిన వేళ ఎంతగానో మురిసిపోయింది.
పుత్రుని పట్టాభిషేకము చూసి సంతోషంతో ఆమె కన్నులు చెమ్మగిల్లాయి.
అమ్మగా ఆమె పొందిన ఆనందం వర్ణించ నలవి కానిది.
మాతృదేవోభవ అన్న మాటకు నిలువుటద్దం కౌసల్యా దేవి.

తెలికిచెర్ల రాజ కృష్ణ కామేశ్వర రావు
రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్,
భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ,
ఇస్రో, షార్, శ్రీహరికోట
సూళ్లూరుపేట / తిరుపతి జిల్లా

## కవిత్వమంటే



ఎండినడొక్కల ఆకలిమంటలతో
భాగ్యవంతులు తినిపారేసిన
ఎంగిలి విస్తరుల కొరకై
వీధికుక్కలతో పోరాడే
తైలసంస్కారం లేని మనునుషుల వ్యథ చూసినపుడు
ఎన్నో ఆశలతో కొత్తగా పెండ్లయి భర్తతో
అత్తగారింటికి వచ్చినపుడు
వ్యసనాల భర్త అత్తమామల ఆర డి0పులతో
స్త్రీ పడే మానసిక వ్యథలు.
గుప్పెడు పొట్టకై ప్రాణాంకన్నా మిన్న అయిన
మానం పోగొట్టుకునే అబలలు
ఆడే పాడే వయస్సులో
అర్ధాకలితో తలకు మించిన భారంతో
చిత్తుకాగితాలను మోసే
టీ కాఫీ దుకాణాల్లో పనిచేసే అనాథపిల్లల వ్యథలు
గో ముఖ వ్యాఘ్రాల మాయమాటలతో
అత్యాచారానికి గురి అయిన పరువంపు పడతులు.
యుద్ధోన్మాదంతో ఆధిపత్యం కోసం
ప్రాకులాడి
నరమేధానికి పాల్పడే దేశాలు
మహాకవి శ్రీ శ్రీ చెప్పినట్లు
ఛందోబద్ధం కానక్కరలేదు
పాఠకుల హృదయ స్పందన కలిగించేది కవిత్వం
సమజాహితం కవిత్వం..!!

కవిమిత్ర, సాహిత్య రత్న
ఆచార్య అయ్యలసోమయాజుల ప్రసాద్
(పుష్యమి)
విశాఖపట్నం.

## ధనమే పగకి మూలమా..!




ధనమే పగకి మూలమా
ప్రతికారాలకు ఆద్యమా
సమస్యలకు కేంద్రమా
సంఘర్షణలకు అంకురమా.!
జనుల మాటలు
ధనం తీసుకున్నాక నటనలు
చెప్పే పదాలు
పేల్చే తూటాలు
నిబద్ధత లేని పనులు
నిజాయితీ లేని వాయిదాలు
ఇచ్చిన వాడికి బాధలు తప్పవు
తిరిగి తిరిగి కష్టాలు తప్పవు.
డబ్బు అప్పు ఇచ్చి అడుగుతున్నారని
పెట్టె కేసులు
అబద్ధాల కోతలు
హింసిస్తున్నారంటూ వాదనలు
డబ్బు ఇవ్వనంటూ పేచీలు
తీసుకున్నప్పుడు ఉండే మర్యాద
తీర్చేటప్పుడు లేక పాయే.
చూడాలి వింతలు
అనుకోని విశేషాలు.
అప్పు తీసుకొని బెదిరిస్తుంటే
అమాయకంగా చూస్తూ ఉండాల్సిందే
ఎం చేస్తాం
మధ్యతరగతి మనుషులం
అన్నింటా అవస్థలే
చెప్పలేని తిప్పలే.!

డా.యణమనగండ్ల రాజేందర్
వికాస వేదిక కార్యదర్శి
ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం.



## పండగంటే



పండగంటే ఆబాల గోపాలం చేసుకునేది
పేదా గొప్పా తేడా లేకుండా చేసుకునేది
అసలు లేనివారి కోసమే పండగలు
ఏర్పాటు చేశారు మన పూర్వీకులు

ప్రతి పండగలో రెండు పార్శ్వాలు ఉంటాయి
ఒకటవది శ్రేయోభాగం
రెండోడి ప్రేయోభాగం

మొదటి భాగంలో మనకు
ఇంటిలో శుచి శుభ్రతలు
మరియు మనం చేసెడి
పూజలు వ్రతాలు నోములు

రెండవ భాగంలో మనకు
పిండివంటలు భోజనాలు
మరియు బంధు మిత్రులకు
ఇచ్చెడి ఆతిథ్యములు

మరియు అందరం కలిసి జరిపే
వినోదాలు సరదాల సందడులు
పందెములు మరియు ఆటల పోటీలు
పండగంటే సందడులే సందడులు

లేక లేక కలిసే ఆత్మీయులు
అనురాగాలు పంచుకునే వీలు
అసూయ పగలను మరపించేవే
అసలైన పంగగలు అనవచ్చును

అక్కి నర్సింలు గౌడ్
విశ్రాంత ఉపాధ్యాయుడు
మల్లాపూర్ రంగారెడ్డి జిల్లా
కవి గాయకుడు

## హెచ్చరిక



నేను అడవిని.
ప్రాణవాయువును పంచే పచ్చని తీరాన్ని..

నేను అడవిని.
ఆహ్లాదాన్ని పెంచే అందమైన హరితహారాన్ని..

నేను అడవిని.
పత్రహరితపు పరిమళాల్ని పంచే
ప్రకృతి సోయగాన్ని..

నేను అడవిని.
కిలకిలల్లో సప్తస్వరాలు పలికించే
శ్రావ్యమైన సంగీతాన్ని..

నేను అడవిని.
వన్యజీవులు ఆవాసమై నిలిచే వానప్రస్తాన్ని..

నేను అడవిని.
వరుణున్ని ఆహ్వానించే
స్వాగత గీతాన్ని..

నేను అడవిని.
జీవవైవిధ్యానికి అలవాలమైన అద్భుత జీవావరణాన్ని..

నేను అడవిని.
అడగకుండానే ఆకలి తీర్చే అమ్మతనాన్ని..

అయినా..
ఏదో వంకతో నన్ను నిర్మూలిస్తూనే ఉన్నావ్..
అత్యాశతో నన్ను ఆక్రమిస్తూనే ఉన్నావ్..
మానవా..!
ఇకనైనా మానవా..?
మానకుంటే నువ్వు
మాడి పోతావ్..!!

బి.ప్రభాకర్ రెడ్డి,
సైన్స్ టీచర్,
మహాదేవపూర్,
జయశంకర్
భూపాలపల్లి
7569975383

-----------

## కవితంటే... ఎందుకు ఆరాటం!




కవితంటే ఎందుకు చెవికోసుకుంటావ్? ---
అక్షరాల ఆలాపనలో ఆత్మస్వరాలు వినిపిస్తాయా,
నిశ్శబ్దంలో నిగూఢమైన నిజాలు
నవ్వుతూ నీ చెవిని తాకుతాయా.

కవితంటే ఎందుకు అంత కష్టపడతావ్? ---
పదాల పుట్టలో భావాల బంగారం దొరుకుతుందా,
ఒక్క పంక్తి పుడితే
వేల హృదయాలు పులకరించుతాయా.

కవితంటే ఎందుకు వెంపర్లాడుతావ్? ---
మనసు మబ్బుల మధ్య మెరుపులా మెరవాలా,
లోపలి తుఫాన్లను
లయగా మార్చాలని తపనా?


కవితంటే ఎందుకు ఖర్చులు పెడతావ్? ---
అది వ్యయం కాదు, యజ్ఞం అంటావా,
అక్షరాలకు అంకితమైతే
అమరత్వమే లభ్యమవుతుందా.

కవితంటే ఎందుకు గళమెత్తుతావ్? ---
నిశ్శబ్దం చెప్పలేని బాధలు
నాదమై పలకాలా,
న్యాయం నడవాలని నినదిస్తావా.

కవితంటే ఎందుకు పరుగెత్తుతావ్? ---
కాలం కంటే ముందే
కలల్ని చేరుకోవాలా,
ప్రతి క్షణాన్ని పదాల్లో బంధించాలనే ఆత్రుతా?

కవితంటే ---
శ్వాసల మధ్య సాగే సంగీతం,
హృదయానికి హృదయం కలిపే సేతువు,
మనిషిని మనిషిగా నిలబెట్టే మహోన్నత సాధన!

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్, భాగ్యనగరం
ప్రపంచ కవితా దినోత్సవ శుభాకాంక్షలు



## యుద్ధమా? ప్రశాంతమా?



పల్లవి:
యుద్ధమా?ప్రశాంతమా?
యుద్ధమే! శరణ్యమా?
ఎవరూ,,శాశ్వతం
కాని!ఈ లోకంలో,, ఎందుకీ!అర్ధాంతర మారణహోమాలు!
ఎందుకీ!అలవికాని అల్ల-కల్లోలాలు!
"యుద్ధమా"
చ:1
మానసికదౌర్భల్యం!
అదుపులేని పిచ్చి తనం!
అధికారపు వ్యామోహం! అనాగరిక దౌర్భాగ్యం!
సాటి మానవ సంహారం! రక్తపుటేరుల ప్రవాహం! కొట్టుమిట్టాడుతున్న
ప్రపంచ"శాంతి"నిలయం!
"యుద్ధమా"
చ:2
స్త్రీ వ్యామోహంతో,,
నాడు!రామాయణ యుద్ధం! రాజ్యకాంక్షతో,,
జరిగే!కురుక్షేత్ర సంగ్రామం!
ధనము!ఇంధనం కొరకు
నేటి!ఈరణరంగం!
ఎక్కడో,,దాగివున్న
"శాంతి"చిహ్న!పావురం!
"యుద్ధమా"
చ:3
క్షిపణిలు,మిస్సైల్లతో
దద్దరిల్లే!ప్రపంచం!
భువినుండి,నింగికెగిసే మంటల విజృంభణం!
గ్యాసూ,పెట్రోల్,డీజిల్ కాలుతోంది ప్రతినిత్యం!
ఈ యుద్ధ ప్రభావంతో ప్రపంచమే!అయోమయం!
యుద్ధమే,, అనివార్యమా!
శాంతమే,,ప్రధానమా!
ఎవరూ,,శాశ్వతం కాని ఈ లోకంలో,,
వద్దు,వద్దు యుద్దాల మారణహోమాలు!
సాటి మనిషితో తడిసే,,"రక్త" తర్పణాలు ,యుద్ధమే! అనివార్యమా? శాంతమే,,, ప్రధానము!.

రచన:"వాగ్గేయరత్న" డాక్టర్ కడివేటి మునిరత్నం,రచయిత, అంతర్జాతీయ గాయకులు,
తిరుపతి,
96766 51514.

## తలపుల అలజడి

( వెన్నెల జల్లులు)



ఎవరికి అర్థము కాని నరుని ఆంతర్యము,

పరమాత్మనే యోచనలతో మోసగించు మనిషి చాతుర్యము,

అలల ఆలోచనల అలజడి కలిగించు పరితాపము,

మనసు లోని కలతలను తొలగించు ధ్యానము,

కర్తవ్య ధర్మము గూర్చుగ మానవులకు ప్రశాంతము!!

డాక్టర్ కురవి వేంకట కృష్ణ శాస్త్రి, చెన్నై

